
PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 27-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 115 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ



- ఢిల్లీ చర్చిలో ప్రధాని మోదీ: దేశ రాజధానిలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు.
- ప్రార్థనల్లో భాగస్వామ్యం: అక్కడ కొందరు క్రైస్తవులతో కలిసి ప్రధాని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
- శుభాకాంక్షల వెల్లువ: సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వేడుకల ఫొటోలను పంచుకుంటూ ప్రజలకు క్రిస్మస్ ు శుభాకాంక్షలు తెలిపారు.

పేజి 2లో

## ప్రతిదానికీ ఆ ఒక్క కుటుంబ సభ్యుల పేర్లే: మోదీ విమర్శలు

దేశాభివృద్ధి కోసం పాటుపడిన నేతలను తమ పార్టీ గుర్తిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఒకే కుటుంబాన్ని కీర్తించాయని, ఎందరో జాతీయ నాయకులను విస్మరించాయని గాంధీ-నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శించారు. పేజి 2లో

## సైనికులు ఇన్‌స్టాగ్రామ్ వాడొచ్చు.. కానీ: ఆర్మీ కీలక నిర్ణయం



సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ.. తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు సమాచారం.

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం.. డీజిల్ ట్యాంక్‌ను ఢీకొట్టడం వల్లే..!

చిత్రదుర్గ: కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. చిత్రదుర్గ జిల్లాలో జరిగిన ఈ ఘటనలో ప్రైవేటు బస్సు డీజిల్ ట్యాంక్‌ను కంటెయినర్ లారీ ఢీకొట్టడమే దీనికి కారణమని పోలీసులు తెలిపారు. గురువారం తెల్లవారుజామున బెంగళూరు నుంచి గోకర్ణకు వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు.



## భీమవరం డీఎస్పీ జయసూర్యపై బదిలీ వేటు




అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని పలువురు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. కొందరి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని, కూటమి నేతల పేర్లు వాడుతున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్.. ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్ చేసి మాట్లాడారు. డీఎస్పీపై వెంటనే తనకు నివేదిక పంపాలని కోరారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలన్నారు. భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికి, డీజీపీకి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది. పేజి 2లో

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి



- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు.

పేజి 2లో

## కేంద్రమంత్రి శిరాజ్‌కు చంద్రబాబు అల్పాహార విందు

వాజిపేయ్ విగ్రహావిష్కరణకు వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు అల్పాహార విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం చేరుకున్నారు.

## అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ పోలీసులు




అమరావతి: అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న నేరాలను గుర్తించారు. ఈ కేసులో హెూ హుడే అనే విదేశీ నిందితుడిని పశ్చిమ బెంగాల్‌లో అరెస్ట్ చేసినట్లు సమాచారం. డైరెక్టరేట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్ సహకారంతో భారీ క్రైమ్ నెట్‌వర్క్‌ను సీఐడీ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. సైబర్ నేరాలకు వినియోగిస్తున్న 1400 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పేజి 2లో

## పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత
101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి



2లో

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం



సిద్ధిపేట: అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో ఆనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. పేజి 2లో

## ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

### జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం

### మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు




సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జరగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. పేజి 2లో

## తిరుమలకు పోటెత్తిన భక్తులు.. శ్రీవారి సర్వదర్శనానికి 30గంటలు



అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద ఎస్ ఎస్ డీ టోకెన్ల కోసం వేచి ఉన్న భక్తులు

తిరుమల: తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. క్యూలైన్లలోని భక్తులకు తాగునీరు, పాలు, టీ, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకులు నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. క్యూలైన్‌ల పరిస్థితిని ఎప్పటికప్పుడు తితిదే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లన్నీ నిండిపోవడంతో యాత్రికుల వసతి సముదాయంలో ఉంటూ శుక్రవారం ఉదయం సర్వదర్శనం క్యూలైన్‌లోకి రావాలని భక్తులకు తితిదే విజ్ఞప్తి చేసింది. బుధవారం శ్రీవారిని 73,524 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.88 కోట్లు హుండీ కానుకలు లభించాయి. గదుల కోసం రద్దీ కొనసాగుతోంది. పేజి 2లో

# బస్టాండ్ స్థలంలో ఇతర నిర్మాణాలు చేపడితే ఆందోళన ఉధృతం చేస్తాం.

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్.
- సీపీఐ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26( సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల నూతన బస్టాండ్ వద్ద ఇతర నిర్మాణాలు చేపడితే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 40 సంవత్సరాల క్రితం కొత్త బస్టాండు నిర్మాణం కోసం చేర్యాల పట్టణానికి చెందిన గుళ్ళపల్లి తిరుమల యాదగిరిరావు, కల్వకోట సురేందర్ రావు లు సుమారు వంద కోట్ల విలువచేసే రెండు ఎకరాల పట్టా భూమిని బస్టాండ్ కోసం భూదానం చేశారని గుర్తు చేశారు. బస్టాండ్ కు కేటాయించిన భూమిలో భవిష్యత్తులో ఫ్లాట్ ఫారం పెరిగే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పడితే బస్సు డిపో కూడా వచ్చే పరిస్థితులు ఉంటాయన్నారు. బస్టాండ్ ను సుందరీకరణ, అభివృద్ధి చేయాల్సింది పోయి అక్రమంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు కందకం తీసి నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారని, వాటర్ ట్యాంక్ నిర్మాణం వల్ల స్థలం కుదించబడి బస్సులు తిరగకుండా ఇబ్బందులు ఏర్పడి భవిష్యత్తులో బస్టాండు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సిద్దిపేట డిపో మేనేజర్ లు స్పందించి వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని నిలిపివేసి బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, వలబోజు నర్సింహా చారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, బూరుగు సత్తయ్యగౌడ్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి,ఎగుర్ల ఎల్లయ్య, నంగి సత్తయ్య, మనేపల్లి కిష్టయ్య, సుంకోజు వెన్నెల, మ్యాక యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా వైపే ప్రజల చూపు

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- సిపిఎం లో పలువురు చేరిక

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

సమస్యల పరిష్కారం కోసం పోరాడే ఎర్ర జెండా వైపే ప్రజలు ఉంటారని సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. చేర్యాల మండలం గుర్జకుంట గ్రామానికి చెందిన నంగి మైసయ్య తో పాటు పలువురు సిపిఎం పార్టీ లో చేరగా వారికి జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ, ఎర్రజెండానే ప్రజల భవిష్యత్తు అని సిపిఎం వైపు ప్రజలు చూస్తున్నారని, ఇటీవల పెద్ద ఎత్తున పార్టీలో చేరికలు పెరిగాయని తెలిపారు. మండలంలో సంవత్సరాల తరబడి వివిధ సామాజిక తరగతులు రైతులు, కూలీలు, మహిళలు, యువకులు, విద్యార్థులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేకప్రజా ఉద్యమాలు నడిపిన పార్టీ సిపిఎం అని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు చూశారని ఆ పార్టీల పాలన లో విసిగి చెందిన ప్రజలు ఇక ఈ దేశానికి ఎర్రజెండా తప్ప మరో మార్గం లేదని ప్రజల ఆలోచిస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. అందులో భాగంగానే సిపిఎం వైపు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల్లో ప్రజలకు న్యాయం జరగాలంటే నీతి నిజాయితీ కలిగిన కమ్యూనిస్టులు గెలిస్తేనే నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.




అందుకే వచ్చే ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలో సిపిఎం పోటీ చేస్తుందని బలమైన గ్రామాలలో సిపిఎం సత్తా చాటుతామని, ప్రజలు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్, చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్,జిల్లా కమిటి సభ్యులు దాసరి ప్రశాంత్ ,పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, ఇప్పకయాల శోభ, తుప్పతి రాజు, బోయినీ మల్లేశం, గుర్జకుంట పార్టీ నాయకులు దర్శనం రమేష్, కాశెట్టి ఆంజనేయులు, శెట్టి కిష్టయ్య, బొప్పనపల్లి ఎల్లయ్య, కత్తుల నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య పోరాటంలో దేశ రాజకీయాల్లో సీపీఐ కీలక పాత్ర.

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్.
- చేర్యాలలో ఘనంగా సీపీఐ ఆవిరావే వేడుకలు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



స్వాతంత్ర్య పోరాటంలో, దేశ రాజకీయాల్లో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర ఎంతో గర్వించతగినదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ పేర్కొన్నారు. సీపీఐ 100వ ఆవిరావే దినోత్సవాన్ని శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అంగడి బజారు వద్ద జెండాను అందె అశోక్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలక నిర్బంధ కాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబరు 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో సీపీఐ ఆవిరవించిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు దేశ సమైక్యత, సమగ్రతకు సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నామన్నారు. జాతి, కుల, వర్గ, మత, లింగ వివక్ష నివారణకు సమ సమాజమే ఆవశ్యకమని విశ్వసించి ఆ దిశగా సీపీఐ అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో మతోన్మాద శక్తులను తుద ముట్టించడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ రూపొందించే వేదికగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు నిలవబోతున్నాయని చెప్పారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్ మోహన్, మండల కోశాధికారి నంగి కనకయ్య, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజత, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్, బంగారు ప్రేమ్ కుమార్, ఎగుర్ల ఎల్లయ్య, బూరుగు సత్తయ్యగౌడ్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, నంగి సత్తయ్య, మనేపల్లి కిష్టయ్య, పోషబోయిన పరమశేఖర్, పొన్నబోయిన మహేందర్, పొన్నబోయిన శ్రీనివాస్, దండెబోయిన వెంకటేష్,మ్యాక యాదయ్య, కదారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి ఘనంగా సన్మానం

- మండల యాదవ సంఘం అధ్యక్షులు కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన గుడి కాడి నాగరాజ్ యాదవ్ గ్రూప్ 3 లో జూనియర్ అసిస్టెంట్ హైదరాబాద్ ఇంటర్ బోర్డు హయ్యర్ ఎడ్యుకేషన్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేషం యాదవ్ నాయకులు పెదవేణి వెంకట యాదవ్ గోగు లింగం యాదవ్ టి దేవేందర్ యాదవ్ బినమైని శ్రావణ్ యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ ఎలుక మల్లేశం యాదవ్ గుడి కాడి శ్రీకాంత్ యాదవ్ అన్వేష్ యాదవ్ నవీన్ యాదవ్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో ఉచిత కంటి వైద్య శిబిరం

- ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా ఇన్చార్జి పాపని స్వామి ప్రతినిధి



సిద్దిపేట : జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ఉచిత కంటి వైద్య శిబిరం. మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యం తో శిబిరాన్ని ఏర్పాటు చేయడం అయినది. స్తలం. పెన్షన్ భవనం యస్.టీ. వి ఆఫీసు ప్రక్కన దుబ్బాక. దీనికి కంటిచూపు పరీక్ష . డయాబెటిక్ రెటినో పతి నిర్ధారణ పరీక్ష. డాక్టర్ చే సమగ్ర పరీక్ష కంటి నరముల పరీక్ష గ్లకోమా. డయాబెటిక్. కార్నియా లోపల నిర్ధారణకు అవసరమైన విజువల్. ఫీల్డ్. టోపోగ్రాపీ. పరీక్షలు. కంటి లేజర్లు. ఉద్యోగ. ఆరోగ్య పరీక్షణ పథకం ద్వారా రుసుము లేకుండా100 మందికి శాస్త్ర చికిత్స లు చేశారు.. అధ్యక్షులు. ఆ. బాలే శామ్. ఉపాధ్యక్షులు. సత్య నారాయణ.. వెంకటయ్య.. వెంకటయ్య. ఆంజనేయులు. గిరీష్. పాల్గొన్నారు

# నూతన మేజర్ గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

- నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

మేకర్తి దినపత్రిక డిసెంబర్ 26 గంభీరావుపేట మండల రిపోర్టర్



ఈరోజు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గాని నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు గారు సన్మానం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కావున సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలిసి మెలిసి గ్రామ అభివృద్ధిలో ముందుండాలని ఆయన సూచించారుఈ కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్స గౌడ్ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సగౌడ్ ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డ్ సభ్యులుగ్రామపంచాయతీ సిబ్బంది బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పిన బైక్.

- హెడ్ కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులకు హాజరవడానికి ద్విచక్ర వాహనం పై వస్తున్న హెడ్ కానిస్టేబుల్‌కు కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పొన్నమల్ల నరేందర్ శుక్రవారం ఉదయం సిద్దిపేట నుంచి చేర్యాల పోలీస్ స్టేషన్ కు బైక్ పై వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్రంగా గాయాలు తగిలాయి. స్థానికుల సహాయంతో సమాచారం అందుకున్న చేర్యాల పోలీసులు 108 వాహనంలో చేర్యాల ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

# సర్పంచ్ టి. రమేష్ ను సన్మానించిన సందీప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కడవెరుగు గ్రామ సర్పంచ్ గా టి .రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి రమేష్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి. సతీష్, కే. లింగం, ఒగ్గు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కరాకర్ ను సన్మానించిన సందీప్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాగపురి గ్రామ సర్పంచ్ గా కరా?కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సామాజిక సేవకులు చేతిరెడ్డి సందీప్ రెడ్డి కరాకర్ ను ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి అని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియాలో హై అలర్ట్

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 26



ఢిల్లీలో ఎర్రకోట కారు బాంబు ఘటన మరువక ముందే మరో ముప్పు ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఐఎస్ఐ సహకారంతో ఉగ్రవాదులు దాడులకు కుట్రలు చేస్తున్నారని సమాచారం. దీంతో ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు మెట్రో నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. పండుగల వేళ మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రార్థన మందిరాలపై ఐఈడీలతో దాడులు చేసే అవకాశం ఉందని కేంద్ర హెూం శాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

# స్వగ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- వాటర్ ప్లాంట్, పద్మనాభస్వామి ఆలయ నిర్మాణానికి తోడ్పాటు**
**- నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

తాను జన్మించిన స్వగ్రామం పాత నుస్తులాపూర్తో పాటు ఇందిరానగర్, రామకృష్ణ కాలనీ గ్రామాల అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్ స్పష్టం చేశారు. గ్రామస్తులందరి సమిష్టి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. గురువారం తన సతీమణి, చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యురాలు అపర్ణతో కలిసి నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం, రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని అనంత పద్మనాభస్వామి ఆలయ స్థలాన్ని, అక్కడ కొనసాగుతున్న అసంపూర్తి నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతతో పాటు గ్రామ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ మాట్లాడుతూ, రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఆలయ స్థలంలో అనంత పద్మనాభస్వామి ఆలయాన్ని భవ్యంగా నిర్మించేందుకు గ్రామస్తులు, దాతల సహకారంతో తాను కూడా ముందుకు వస్తానన్నారు. ఆలయానికి సంబంధించిన అన్ని పత్రాలను ఎండోమెంట్ శాఖకు సమర్పించి అనుమతులు పొందిన అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. తిరువనంతపురం తరహాలో ఆలయ నిర్మాణం చేపడితే మరింత శోభాయమానంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

విలువైన ఆలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరం అని పేర్కొన్నారు. అలాగే నుస్తులాపూర్, రామకృష్ణ కాలనీ గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి తాను సహకారం అందిస్తానని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామస్తులను



కోరారు. గ్రామాల్లో ఇంటింటా సోలార్ పవర్, ఇంకుడు గుంతలు, వర్మీ కంపోస్టు ఎరువుల తయారీ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్వేత%-%ప్రణీత్ రెడ్డి, వార్డు సభ్యులను ఎస్పీ దంపతులు సన్మానించారు. అనంతరం సర్పంచ్, వార్డు సభ్యులు, న్యాయవాదులు, గ్రామస్తులు ఎస్పీ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రావుల రమేష్, గుజ్జుల రవీంద్ర రెడ్డి, కిన్నెర సారయ్య, నాయకులు సుగుర్తి జగదీశ్వరాచారి, కొమ్మెర మల్లారెడ్డి, దావు సంపత్ రెడ్డి, రావుల జీవన్, వేల్పుల ఓదయ్య, దావు శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం సత్యం, నూనె సురేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, బాలస్వామి, శేఖర్ రెడ్డి, బోళ్ల శంకర్, న్యాయవాదులు గుజ్జ సతీష్, కటకం శ్రవణ్ కుమార్, సిరికొండ శ్రీధర్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పెందోట అనంతాచారి, కొండపాక ప్రభాకర్, కర్ణకంటి తిరుపతి, సుగుర్తి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు. స్వగ్రామ పర్యటనకు వచ్చిన ఎస్పీ గిరిధర్‌ను స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని, పల్లె ప్రగతికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కొండపెల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతరత్న, దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు, సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు భారీ నిధులు మంజూరు చేస్తూ మౌలిక వసతులు, రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సర్పంచ్‌లు చురుకుగా పనిచేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలని కోరారు. అనంతరం వారిని పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.

## వాజ్‌పేయి త్యాగం ఆదర్శనీయం

భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి త్యాగం మరువలేనిదని, నేటి రాజకీయ నాయకులకు ఆయన జీవితం



ఆదర్శమని శ్రీధర్‌రెడ్డి, రవికుమార్‌లు అన్నారు. శత జయంతిని పురస్కరించుకుని వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. దేశం గర్వించదగ్గ నాయకుడిగా వాజ్‌పేయి చరిత్రలో నిలిచారని కొనియాడారు. మూడు సార్లు ప్రధానిగా పనిచేసినా, చివరి వరకు ప్రభుత్వ వసతి గృహంలోనే జీవితం ముగించారన్నది ఆయన నిజాయితీకి నిదర్శనమన్నారు. విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారని, విదేశాంగ మంత్రి, పార్లమెంటేరియన్‌గా సుదీర్ఘ సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన కృషితోనే రాజస్థాన్ ఎడారిలో అణు పరీక్షలు నిర్వహించి దేశాన్ని అణుశక్తిగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా మాజీ అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి, ఎడ్ల అశోక్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జీ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**- అటల్ జీ ఆశయ సాధనకు యువత అంకితమవాలి**
**- ములుక ప్రసాద్ వాజ్‌పేయి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి, జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అటల్ జీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గీసుగొండ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ములుక ప్రసాద్ వాజ్‌పేయి



మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన పాలనకు ప్రతీక అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. అటల్ జీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని యువత రాజకీయాల్లోకి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా పాలన సాగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నేటి ఎన్నికల రాజకీయాల్లో కులం, ధనం ప్రభావం పెరుగుతున్నా, భారతీయ జనతా పార్టీ వంటి సిద్ధాంతపరమైన జాతీయవాద పార్టీలు ఏకాత్మత, మానవతావాదం, అంత్యోదయాన్ని మార్గంగా చేసుకుని ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ప్రపంచం మెచ్చిన నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కాషాయ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ఐక్యతతో విజయాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల బీజేపీ స్థానిక నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, కత్తి హేమలత, ముల్క సత్యనారాయణ, కందికొండ ప్రదీప్, చాపర్తి నవీన్, చాపర్తి అనిల్, కోట అనిల్, శ్రీరామోజు విక్రమాచారి, పోగాకు సదానందం గౌడ్, వటుకుల గోపి, పాకనాటి శ్రీకాంత్‌తో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు నట్టలమందు ఎంతో ఉపయోగకరం

**- పశు వైద్య వెంటనరీ యాదయ్య**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

రైతులు పోషిస్తున్న మూగజీవాలైన గొర్రెలు. మేకలకు నట్టల మందులు .తప్పకుండా వేయించుకోవాలని మాలపాడ్ యాదయ్య వెంటనరీ అన్నారు. గురువారం నాడు మండలలోని మాలపాడ్ గ్రామంలో పలు రకాల గొర్రెలకు మేకలకు నట్టల మందులను వేయడం జరిగిందన్నారు ముందు జాగ్రత్త చర్యగా తమ మూగజీవాలకు ఎలాంటి రోగాలు రాకుండా ఈ మందులు ఎంతగానో ఉపయోగపడతాయని వెంటనరీ యాదయ్య అన్నారు అనంతరం గ్రామ సర్పంచ్ దేవుని సంతోష్ గౌడ్ మాట్లాడుతూ మూగజీవాల పట్ల రైతులు ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా ఏ మూగజీవాలైన రోగాల బారిన పడితే రైతులు వెంటనే తమ పశువులను తీసుకొని మనకు అందుబాటులో ఉన్న వెంటనరీ యాదయ్య మన దగ్గర కు వచ్చి మరి నట్టాల మందులు ఇస్తున్నారు. కావున తమ దగ్గర ఉన్న మేకలను గొర్రెలను తీసుకురావాలని రైతులకు సూచించారు ప్రతిరోజు తమ వైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటారు. కావున రైతులు పశు వైద్య కేంద్రం నుండి గోపాల మిత్ర



ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నట్టాల నివారణ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవుని సంతోష్ గౌడ్. ఉప సర్పంచ్ మొగులయ్య. యాదయ్య వెంటనరీ, దాసరి చిన్న, కసిమ్,గ్రామ పశుకాపరులు రైతులు పాల్గొన్నారు

# కొండగట్టులో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

మల్యాల మండలం కొండగట్టు లో గురువారం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కొండగట్టు దేవస్థానానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ద్వారా నిధులు మంజూరుకు




వారు కృషి చేసినందుకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్ధం తిరుపతిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండబత్తిని త్రినాథ్, సామ మైపాల్ రెడ్డి, గుర్రం మల్లేశం గౌడ్, జలంధర్ రెడ్డి, పంజాల మల్లేశం గౌడ్, పులి అంజయ్య గౌడ్ పొన్నగంటి గౌతం శ్రీధర్ నేరెళ్ల వినయ్ ఏలేటి హరి పొన్నగంటి విష్ణువర్ధన్ కొంక ముత్యం మరియు తదితరులు పాల్గొన్నారు .

# గపూర్ శిక్షక్ ను అభినందించిన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ప్రముఖ కవి కే శివారెడ్డి..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26

ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే శివారెడ్డి నీ గురువారం తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కవి రచయిత గపూర్ శిక్షక్ గురువారం హైదరాబాదులోని శివారెడ్డి నివాసంలో శివారెడ్డిని కలిసి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు తన రచనలు యుద్ధగీతం ధైర్య కవచం పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే



శివారెడ్డి మాట్లాడుతూ గపూర్ శిక్షక్ రచనలు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని మంచి రచనలు చేస్తున్నాడని మంచి భవిష్యత్తు ఉన్నదని అద్భుతమైన సాహితి కార్యక్రమాలు కామారెడ్డిలో నిర్వహిస్తూ యువకులను ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని యుద్ధ గీతం దీర్ఘ కవిత పుస్తకంలో అనేక సమస్యలకు పరిష్కారం ఉన్నదని ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకమని అన్నారు. ఈ సందర్భంగా గపూర్ శిక్షక్ మాట్లాడుతూ.కామారెడ్డి తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పాత కవులను శివారెడ్డి జ్ఞాపకం చేశారని అన్నారు. కవిత్వం సామాజిక సమస్యల పరిష్కారానికి మార్గం కావాలని మనసు చలిస్తేనే మంచి కవిత్వం వస్తుందని తన సుదీర్ఘ సాహితీ ప్రయాణంలో ఎన్నో రచనలను చేశానని ప్రతి రచన నాకు కొత్త రచనకు ప్రేరణ ఇచ్చిందని అన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలి

మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 26 ముస్తాబాద్:

యువత రాజకీయాల్లో రాణించాలని పలువురు పేర్కొన్నారు. ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన కొమురె అభిషేక్ గౌడ్ 1వ వార్డు నుంచి వార్డు మెంబర్‌గా గెలవగా, అతనికి శుక్రవారం గ్రామస్తులు అభినందించారు.

ఈ సందరరేగా మాట్లాడుతూ రాజకీయాల్లో యువ రక్తం అవసరమని, ప్రధానంగా గ్రామాల్లోని యువత రాజకీయాల్లో రాణిస్తే గ్రామాలు అభివ ృద్ధి దిశగా ముందుకు సాగుతాయని అన్నారు. యువకుడ్కెన అభిషేక్ గౌడ్ 1వ వార్డు



మెంబర్‌గా గెలవడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తూ అతన్ని ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలన్నారు.

# ఘనంగా మల్లు గారి పద్మ నర్సగౌడ్ కు సన్మానం

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ గంభీరావుపేట ప్రతినిధి

గంభీరావుపేట మండల్ కేంద్రంలోని భారీ మెజర్ తో గెలుపొందిన మల్లు గారి పద్మ నర్స గౌడ్ చేసినటువంటి సేవలను గుర్తించి పట్టణ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. ఈ



సందరరేగా స్థానిక పట్టణ ప్రజలు మల్లు గారి పద్మ గౌడ్ గతంలో చేసినటువంటి అభివ ృద్ధిని చూసి పట్టం కట్టారు. మళ్లీ నువ్వే కావాలని ప్రజలు ఏకమై అభివ ృద్ధి బాటలో నడిపియాలని ప్రజలు కంకణం కట్టుకొని ఓటు వేయడం జరిగింది. గంభీరావుపేట పట్టణాన్ని మరింత అభివ ృద్ధి బాటలో నడిపియాలని ప్రజలు కోరిక మేరకు అభివ ృద్ధి చేయాలని మల్లు గారి పద్మ నర్స గౌడ్ నీ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంఘాల నాయకులు సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్ ని ఘనంగా సన్మానించిన వివిధ సంఘ నాయకులు చేరాల రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నా గ్రామ ప్రజలతో.. క్రిస్టమస్ పండుగ జరుపుకోవడం నా అదృష్టం

**- నేరేడి గుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్**



నేరడిగుంట మక్తగూడెం గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ పాల్గొని, క్రైస్తవ సోదరులతో కలిసి కేకు కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేమ, ఐక్యత, సౌహార్దానికి ప్రతీకగా స్వీట్లు పంపిణీ చేస్తూ, చినారుల ముఖంలో ఆనందాన్ని నింపి, ప్రతి కుటుంబంలో చిరునవ్వులు పూయించారు.అన్ని మతాల పండుగలను గ్రామ పండుగలుగా భావిస్తూ, సమిష్టి సంబరాలే గ్రామ బలమని చాటేలా ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. క్రిస్టమస్ అంటే క్రిస్టియన్లకు పవిత్రమైన రోజు అని అన్నారు. క్రిస్టమస్ సందర్భంగా నా గ్రామ ప్రజలతో కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న టెక్మాల్ సర్పంచ్ తిమింగడి సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్

**- నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి కేకులు పంపించిన హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహా**

**- సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రిపోర్టర్ నాగరాజు టేక్మాల్ మండల్ గ్రామం**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

మండల కేంద్రమైన టేక్మాల్ లో క్రిస్టమస్ సందర్భంగా టేక్మాల్ చర్చి లో గౌరవ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారు పంపిన కేక్ ను చర్చ్ ఫాథర్ గారితో కట్ చెహించి ,అందరికి శుభాకాంక్షలు తెలిపి ,ఫాథర్ గారిని సన్మానించడ మైనది .ఈ కార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ తిమ్మిగారి. సుధాకర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ.రమేష్,కాంగ్రెస్ నాయకులు మనికిషన్, ఆశీలి.సాగర్ ,పాపయ్య ,భక్తుల. కిషోర్ ,ఉప సర్పంచ్ శంకరయ్య ,సోలాపురం.రాజు.సాయి శేషు ,చింత.శివ.గుమ్మడి.దేవేందర్ .చింత.దుర్గేష్ తదితరులు పాల్గోన్నారు..

# నర్సంపేట ఎమ్మెల్యే నీ సొంత ఊరు రైతుల యూరియా కష్టాలు జర చూడూ!..

**- అమీనాబాద్ రైతుల ఆవేదన.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత మండలం చెన్నారావుపేట,స్వగ్రామం అయిన అమీనాబాద్ లో యూరియా కోసం లైన్ల లో రైతుల తిప్పలు జర చూడండి ఎమ్మెల్యే గారు అంటూ మండలం అమ్మినాబాద్ రైతులు గురువారం నాడు ఆవేదన వ్యక్తం చేశారు.షాపులలో ఇవ్వాల్సిన యూరియా కోసం యాప్ తెచ్చినా కూడా సొంత ఎమ్మెల్యేల ఊరి రైతుల యూరియా కష్టాలు కూడా తీర్చలేని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ రైతులు శాపనార్థాలు పెట్టడం జరిగింది.

# దుబ్బాకలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో**



**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 26 సిద్దిపేట జిల్లా ఇన్చార్జి పాపని స్వామి ప్రతినిధి**



సిద్దిపేట : జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ఉచిత కంటి వైద్య శిబిరం. మెడివిజన్ కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యం తో శిబిరాన్ని ఏర్పాటు చేయడం అయినది. స్తలం. పెన్షన్ భవనం యస్.టీ. వి ఆఫీసు ప్రక్కన దుబ్బాక. దీనికి కంటిచూపు పరీక్ష . డయాబెటిక్ రెటినో పతి నిర్ధారణ పరీక్ష. డాక్టర్ చే సమగ్ర పరీక్ష కంటి నరముల పరీక్ష గ్లకోమా. డయాబెటిక్. కార్నియా లోపల నిర్ధారణకు అవసరమైన విజువల్. ఫీల్డ్. టోపోగ్రాఫీ. పరీక్షలు. కంటి లేజర్లు. ఉద్యోగ. ఆరోగ్య పరీక్షణ పథకం ద్వారా రుసుము లేకుండా100 మందికి శాస్త్ర చికిత్స లు చేశారు.. అధ్యక్షులు. ఆ. బాలే శామ్. ఉపాధ్యక్షులు.. సత్య నారాయణ. . వెంకటయ్య. వెంకటయ్య. ఆంజనేయులు. గిరీష్. పాల్గొన్నారు

# నర్సంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పై సొంత మండలం కాంగ్రెస్ పార్టీ నేతల తిరుగుబాటు!..

**- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నీ స్థాయి ఏంటో ప్రజలు గమనిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త?..**

**- కాంగ్రెస్ పార్టీలో మేము మీకంటే సీనియర్లు మమ్మల్ని సస్పెండ్ చేసే అధికారం నీకెక్కడిది !..**

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నేతల మీడియా సమావేశం.**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై తన సొంత పార్టీ కాంగ్రెస్ నేతలే తిరుగుబాటు జెండా ఎగరవేశారు.కాంగ్రెస్ పార్టీ నుండి మమ్మల్ని సస్పెండ్ చేయడానికి నీకు ఏం అధికారం ఉంది?మేము మీకంటే సీనీయర్లం మమ్మల్ని సస్పెండ్ చేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారు.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యమంత్రికి దూరంగా ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీనీ నియోజకవర్గ ప్రజలకు దూరం చేసిండు.తల్లి చనిపోయిన సెంటిమెంట్ తో ముఖ్యమంత్రితో నర్సంపేటలో ఎన్నికల ప్రచారం చేయించుకున్నాడు.సొంత ఊరు సొంత వార్డులో ఓడిపోయిన మాధవరెడ్డి సొంత ఊరి అమీనాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థినీ గెలిపించుకోవడానికి 50 లక్షలు ఖర్చు చేసినాడు.మేము నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలము కాంగ్రెస్ పార్టీలో మాధవరెడ్డి కంటే మేమే సీనియర్ లము మమ్మల్ని సస్పెండ్ చేసే అధికారం దొంతి మాధవరెడ్డికి ఎక్కడిది?నియోజకవర్గంలోని అన్ని మేజర్ గ్రామపంచాయతీలలో మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది.నైతిక బాధ్యత వహించి ఎమ్మెల్యే మాధవరెడ్డి వెంటనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలి. లేదా అధిష్టానం అతనిని సస్పెండ్ చేయాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి పోయి నీ వెనుక గోతులు తీసిన నాయకులు నీవు ఎమ్మెల్యేగా నిలబడితే నీకు వెన్నుపోటు పొడిచిన నాయకులు అధికారం లోకి రాగానే మళ్లీ నీ వెంట వస్తే వారిని నమ్మి గత మూడు నాలుగు తరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న మమ్మల్ని సస్పెండ్ చేశామని ప్రకటించడం నర్సంపేట



ప్రజలు గమనిస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త నీవు తెలుగుదేశం పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీకి మారినట్లు మా కుటుంబాలు పార్టీలు మారలే! కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పదవులు ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కుటుంబాలు మావి మమ్మల్ని ఈరోజు నీ వెంట ఉండి పార్టీకి ద్రోహం చేస్తున్న ద్రోహులను పక్కన పెట్టుకొని కనీసం ఎప్పుడు, ఎక్కడ ,ఏమిటి ,ఎందుకు, ఎలా ?అని విచారణ చేయకుండా నీవు తీసుకునే నిర్ణయం నీవు చేసే పనులు నీ యొక్క అహంకార ధోరణి ప్రజలు గమనిస్తున్నారు. నీకన్నా పెద్ద పెద్ద రాజకీయ నాయకులే తలలు పండిన వారిని సైతం అహంకారం ధోరణి చూపిస్తే ఓటర్లు ఎక్కడికి పంపారు గమనించాలి.ఇప్పటికైనా అహంకార ధోరణి మారి ప్రజల్లోకి వెళ్లి ఎవరెవరు ఎలాంటివారో పూర్తిగా విచారణ జరిపిన తర్వాతే మాట్లాడడం నేర్చుకోవాలి.కానీ ప్రతి దాంట్లో అహంకారం చూపించడం సమంజసం కాదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గత మూడు నాలుగు తరాల నుండి పార్టీని నమ్ముకున్న కుటుంబం చెన్నారావు పేట మండల కేంద్రంలో ఎంపీటీసీగా సేవలందించిన ధోని కమలమ్మ గత మూడు నాలుగు తరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని సహకార సంఘం చైర్మన్ పదవి లో కొనసాగిన సాదు కొమురారెడ్డి కుమారుడు సాదు మధుసూదన్ రెడ్డి గత మూడు నాలుగు తరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న ఎనుగందుల జయేందర్ రెడ్డి గత మూడు తరాలను కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న చిట్టే రవి కుమార్ గత మూడు తరాలను నుండి కాంగ్రెస్ ను నమ్ముకొని మండల కేంద్రానికి సర్పంచ్ ఎంపీటీసీలుగా గెలుపొంది పాలన చేసిన దివంగత చెవ్వ వీరయ్య కుమారుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి భాషా సంస్కరణ అవసరం

**- బీఆర్ఎస్ నేత సిరికొండ మధుసూదనాచారి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**




బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వినియోగిస్తున్న భాష ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగానికి సిద్ధమైన పోరాటయోధుడని, పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందువరుసలో నిలిపిన దక్ష నాయకుడని పేర్కొన్నారు. ఆ మహానాయకుడు లేకపోతే తెలంగాణే ఉండేదికాదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన ప్రధాన విజయాలు ఏమిటని ప్రశ్నించిన ఆయన, గురుకుల హాస్టళ్లలో వరుస ఘటనలు, యూరియా కోసం రైతుల పడిగాపులు, ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందాలు వంటి అంశాలను ప్రస్తావించారు. ఆరు గ్యారంటీలు, జాబ్ క్యాలెండర్, మహిళలకు ఆర్థిక సాయం వంటి ఎన్నికల హామీలు అమలుకాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అమలైన కేసీఆర్ కిట్ వంటి అనేక సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని అన్నారు. అడవి సోమన్‌పల్లి చెక్‌డ్యామ్ ధ్వంసంపై 'వాటర్‌మ్యాన్ ఆఫ్ ఇండియా' రాజేంద్ర సింగ్ స్వయంగా పరిశీలించి వెల్లడించిన విషయాలను గుర్తుచేశారు. ఫార్ములా%-%ఈ రేస్‌పై విమర్శలు చేసిన ప్రభుత్వం, ఇతర ఈవెంట్లకు ప్రభుత్వ నిధులు ఖర్చు చేయడాన్ని ఎలా సమర్థించుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తే కేసులు, ఎదిరిస్తే బెదిరింపులే ప్రభుత్వ పాలనా శైలిగా మారిందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ నెరవేర్చలేదని, రాష్ట్రానికి ఆదాయ సృష్టిలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మూడు లక్షల కోట్ల అప్పులతో ఒక్క మేజర్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికార దాహంతో కాకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే పార్టీ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, ఏనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్ చింతల సదానందం, కార్పొరేటర్ చెన్నం మధు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, పులి రజినీకాంత్, శోభన్, నాయిముద్దీన్, రామ్మూర్తి, బుద్దె వెంకన్న, వినీల్ రావు, మూటిక రాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, చాగంటి రమేష్, సంపతి రఘు, దేవమ్మ, జేకే, మునుకుంట్ల వెంకటేష్

# గీసుకొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**- చర్చ్ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందించిన**

**- సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

గీసుకొండ గ్రామంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, ఏసుప్రభు లోకానికి అందించిన ప్రేమ, కరుణ, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఏసుప్రభు బోధించిన త్యాగం, సోదరభావం, మానవ సేవ సమాజ ఐక్యతకు మార్గదర్శకాలని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్ట్ చర్చ్ అభివృద్ధి పనుల కోసం తనవంతు సహకారంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి అందజేయడం విశేషంగా నిలిచింది. అదేవిధంగా, ప్రభుత్వం లేదా ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సహకారంతో, వారి మిత్రబృందం తోడ్పాటుతో పది లక్షల రూపాయలకు తగ్గకుండా చర్చ్ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఇది సర్పంచ్ సేవా దృక్పథానికి, మతసామరస్య భావనకు నిదర్శనమని గ్రామ ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేశారు. క్రిస్మస్ వేడుకలు గీసుకొండ గ్రామంలో ఐక్యత, సోదరభావం, శాంతి సందేశాన్ని



మరింత బలంగా చాటిచెప్పాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ జాన్ వెస్లీ, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, సంఘ పెద్దలు దౌడు అనిల్, దౌడు ప్రశాంత్, దౌడు నర్సయ్య, దౌడు సునీల్, దౌడు రాజు, కోలా కుమారస్వామి, దౌడు బాబు, పసుల రాజేందర్, పొగాకు బిక్షపతి, మేకల యాకోబు, ఇనుముల ప్రభాకర్, దౌడు రాజేష్, మేకల అశోక్, దౌడు రాంబాబు, 12వ వార్డు సభ్యులు, 11వ వార్డు సభ్యులు పసుల యుగేందర్, 1వ వార్డు సభ్యులు పాకనాటి మధు, దొనికెల రాము, తుప్పరి రాంబాబు, కోట విజయ్ తదితర ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ చౌక్ లో ఘనంగా వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు

**– ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



కరీంనగర్ తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసరపు కిరణ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరై కేక్ కట్ చేశారు. సందర్భంగా రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు కార్పొరేటర్లు ముఖ్యులు, వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజేందర్ రావు సంపూర్ణ ఆరోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ముందుకెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో రాజేందర్ రావు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేద ప్రజల సమస్యల పరిష్కారంలో మరింత ముందు ఉండాలని పేర్కొన్నారు. రాజేందర్ రావు నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారని అంజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్రావుకు అంజన్ కుమార్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నాయకులు ఎం రాజేందర్, వెన్నం రజిత రెడ్డి, జమాలుద్దీన్, మూల రవీందర్ రెడ్డి, ఆకుల ఉదయ్, బట్టు వరప్రసాద్,సలీముద్దీన్, దన్ను సింగ్, కుంభాల రాజు కుమార్, మాచర్ల ప్రసాద్, మీస రమాదేవి, ఆకుల నరసయ్య, జక్కని ఉమాపతి, ఎండి చాంద్, సరీళ్ల రతన్ రాజు, కోడూరి రవీందర్ గౌడ్, పోరండ్ల రమేష్, అనంతల రమేష్, ఉప్పరి రవి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, లక్ష్మణ్ రాజు,కుర్ర పోచయ్య, దీకొండ శేఖర్,పొన్నం మధు, తోవీటి సామ్రాట్,మేకల నరసయ్య, రేగొండ సందీప్, సర్వర్, సలీం, ఊకంటి రవీందర్ రెడ్డి, బషీరుద్దీన్, రాజేశ్వరరావు, సత్తినేని శ్రీకాంత్, ముక్క భాస్కర్, వాసాల రవీందర్, కరీం, ఆసిఫ్, గండి రాజేశ్వర్, గండి గణేష్ తాంత్ర శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# మచ్చాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



మచ్చాపూర్ గ్రామంలోని స్థానిక చర్చిలో పాస్టర్ డేవిడ్ బ్రైనార్డ్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు, ఇటీవల గీసుకొండ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన వీరగోని రాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏసుప్రభువు లోకానికి అందించిన ప్రేమ, కరుణ, అనురాగం, సేవాభావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం జీవనానికి దారి చూపుతాయని అన్నారు. త్యాగం, సోదరభావం, సేవాగుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకాలని పేర్కొన్నారు. అనంతరం సంఘ కాపరి బొల్లి భాస్కర్ ఇటీవల వార్డు సభ్యుడిగా గెలుపొందిన సందర్భంగా ఆయనను సన్మానించారు. సంఘం అభ్యర్థన మేరకు కొండా దంపతుల సహకారంతో చర్చి అభివృద్ధి, నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని రాజ్‌కుమార్ హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఇటీవల స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమునా ప్రవీణ్, సొసైటీ మాజీ చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, వేల్పుల మమత, గటికే నాగరాజు, మర్రి కుమారస్వామి, నమైండ్ల రవి, బొల్లి ప్రభాకర్, భాస్కర్, రాజేష్, పుష్ప, వసుదేవుడు, విజయ, సునీత, కవిత, స్వప్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్

**తెలంగాణ అంతర్ జిల్లా టి20 లీగ్‌లో మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26




కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్,అల్గునూరులో కాకా వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ అంతర్ జిల్లా టి20 లీగ్%-%2025లో భాగంగా పెద్దపెల్లి,కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ముగింపు కార్యక్రమంలో మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను విజేతలకు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ,రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయిలో రాణించే మరిన్ని అమన్ రావులు ఎదగాలని ఆకాంక్షించారు.కరీంనగర్ నగరంలో అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక క్రికెట్ గ్రౌండ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ఆగమ రావు మరియు వారి టీమ్‌కు నగర ప్రజల తరఫున, జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.క్రికెట్ అనేది కేవలం వినోదాత్మక ఆట మాత్రమే కాదని, క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధన అవసరమైన క్రీడ అని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ ద్వారా యువతకు అనేక అవకాశాలు లభిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ఆటగాళ్ల మీదే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు.టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క ఆటగాడికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మహేందర్ గౌడ్, మురళీధర్ రావు, అజిత్ రావు, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలిచిన జాగర్యాల సర్పంచ్..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ జగిర్యాల్ గ్రామ సర్పంచ్ గెలిచిన గడల ప్రసాద్ బాల్కొండ శాసనసభ్యులు ఆశీర్వాదంతో సర్పంచ్ గా గెలిచినానని గడల ప్రసాద్ పేర్కొన్నారు. గ్రామంలో మిగిలిన పనులని ఎమ్మెల్యే సాయంతో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు గడల ప్రసాద్ కు సన్మానం చేసిన బాజిరెడ్డి గోవర్ధన్.బాల్కొండ నియోజకవర్గం లో నే భారీ మెజారిటీ తో గెలిచినా ప్రశాంత్ రెడ్డి బలపరిచిన జగిర్యాల్ గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్ ను అభినందించిన మాజీ నిజామాబాద్ రూలర్ మాజీ ఎమ్మెల్యేమాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని తెలియజేశారు.ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరినకి శుభాకాంక్షలు తెలియజేశారు, సర్పంచ్ ప్రసాద్ తోపాటు నారా గౌడ్, చంద్రగౌడ్, రవి,గణేష్ పాల్గొన్నారు జాగర్యాల్ సర్పంచ్ గా గెలిచిన ఘటన ప్రసాద్ బాజీరెడ్డి గోవర్ధన్ కి నమ్మకాస్తుడని గ్రామ ప్రజలు చెప్పుకోవడం జరిగింది. వేముల ప్రశాంత్ రెడ్డి నాపైన సర్పంచ్ గా గెలిచి రావాలని ఆశీర్వదించారు ఆ నమ్మకానికి గ్రామ ప్రజలు నాకు ఆశీర్వాదం ఇచ్చి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ప్రజలు నా మీద నమ్మకం పెట్టుకున్న ప్రజలని పని చేయించి చూపిస్తానని నూతన సర్పంచ్ గాగెడల ప్రసాద్ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

# ప్రముఖ కవికే శివారెడ్డి నీ పరమార్శ..

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే శివారెడ్డి నీ గురువారం తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కవి రచయిత గఫూర్ శిక్షక్ గురువారం హైదరాబాదులోని శివారెడ్డి నివాసంలో శివారెడ్డిని కలిసి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .తన రచనలు యుద్ధగీతం ధైర్య కవచం పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే శివారెడ్డి మాట్లాడుతూ గఫూర్ శిక్షక్ రచనలు ఎంతో స్ఫూర్తిని ఇస్తాయని మంచి రచనలు చేస్తున్నాడని మంచి భవిష్యత్తు ఉన్నదని అద్భుతమైన సాహితి కార్యక్రమాలు కామారెడ్డిలో నిర్వహిస్తూ యువకులను ప్రోత్సహిస్తున్న తీరు అభినందనీయమని యుద్ధ గీతం దీర్ఘ కవిత పుస్తకంలో అనేక సమస్యలకు పరిష్కారం ఉన్నదని ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకమని అన్నారు. ఈ సందర్భంగా గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ.కామారెడ్డి తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పాత కవులను శివారెడ్డి జ్ఞాపకం చేశారని అన్నారు. కవిత్వం సామాజిక సమస్యల పరిష్కారానికి మార్గం కావాలని మనసు చలిస్తేనే మంచి కవిత్వం వస్తుందని తన సుదీర్ఘ సాహితీ ప్రయాణంలో ఎన్నో రచనలను చేశానని ప్రతి రచన నాకు కొత్త రచనకు ప్రేరణ ఇచ్చిందని అన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సర్పంచ్ సంధ్య,శ్రీనివాసరావు

**రహదారి అభివృద్ధికి సహకరించిన సుల్తానాపూర్ ప్రజలకు ధన్యవాదాలు**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని సుల్తానాపూర్ గ్రామంలో రహదారి వెడల్పు కార్యక్రమాన్ని సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ప్రజల భద్రత, రవాణా సౌకర్యం మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాలను న్యాయబద్ధంగా తొలగిస్తున్నామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా,పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామపంచాయతీ సిబ్బంది పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం చేపట్టిన ఈ చర్యలకు సుల్తానాపూర్ గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారానికి సర్పంచ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం వల్లే అభివృద్ధి పనులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు.రహదారి వెడల్పు పూర్తయితే గ్రామంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, అత్యవసర సేవలు వేగంగా చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సుల్తానాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సంధ్య శ్రీనివాసరావు తెలిపారు.

# కిసాన్ దివస్ సందర్భంగా రాష్ట్రపతితో వరంగల్ వ్యవసాయ స్టార్టప్ ప్రతినిధి భేటీ

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



కిసాన్ దివస్ సందర్భంగా ములుగు జిల్లా బుస్సాపూర్ గ్రామానికి చెందిన డా. గజుల ప్రవీణ్ కుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, సేంద్రీయ సాగు, రైతుల అభివృద్ధికి సంబంధించిన సుస్థిర నమూనాలపై చర్చించారు. వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న 'స్వచ్ఛ్‌కిసాన్ ఫార్మ్స్' సహ వ్యవస్థాపకుడైన డా. ప్రవీణ్ కుమార్, రైతుల ఆదాయం పెంపు, మార్కెట్ అనుసంధానం, శిక్షణ కార్యక్రమాలు, వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ విధానాలపై తమ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను రాష్ట్రపతికి వివరించారు. ఆయన శ్రీశ్రీ విశ్వవిద్యాలయం (ఒడిశా)లో మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. డా. (ప్రొఫెసర్) విజయలక్ష్మి మోహంతి మార్గదర్శకత్వంలో తెలంగాణలోని ఎఫ్‌పీఓలకు అనుబంధమైన రైతుల సామాజిక%-%ఆర్థిక అభివృద్ధిపై పరిశోధన చేశారు. 'స్వచ్ఛ్‌కిసాన్ ఫార్మ్స్' ద్వారా సేంద్రీయ ఇన్‌పుట్‌లు, సహజ సాగు పద్ధతులు, మార్కెట్ లింకేజీలు, రైతు శిక్షణ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు నేరుగా మార్కెట్‌ను చేరుకునేలా చేసి మెరుగైన ధరలు పొందేలా చేయడమే లక్ష్యమన్నారు. రాష్ట్రపతితో జరిగిన సమావేశం తమకు మరింత ప్రోత్సాహాన్నిచ్చిందని, రైతుల అభివృద్ధికి ఇంకా కృషి చేస్తామని డా. ప్రవీణ్ కుమార్ చెప్పారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో జనవరి 4న నిర్వహిస్తున్న జాతీయస్థాయి కరాటే పోటీల పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు.జాతీయ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జ్ఞాపకార్థం జనవరి 4న జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు.క్రీడాకారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు.

# శబరిమల తరలిన అయ్యప్ప మాల ధారణ స్వామి భక్తులు...

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26



చెన్నారావుపేట మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి మాలదారుల భక్తులు గురువారం ఉదయం శబరిమల అయ్యప్ప స్వాములు సన్నిధానంకు తరలి వెళ్లారు గ్రామానికి చెందిన గురుస్వాములు గోడిశాల సురేందర్ గౌడ్.ఆకుల మనోహరస్వామి. గౌడ్.చెవ్వా సంపత్ కుమార్ స్వామి.డి అజయ్ స్వామి. లు ఇరుముడి కట్టుకొని శబరిమలకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో లక్క స్వామి.పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# గొర్రె మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**



ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో బుధవారం గొర్రె మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గన్నేరం వసంత నరయ్య, ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గొర్రె మేకలు ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే గొర్రెల పెంపకదారుల జీవన భద్రత బలపడుతుందని పేర్కొన్నారు, పశువుల ఆరోగ్య పరిరక్షణకు నివారణ చర్యలు ఎంతో అవసరమని,ఇటువంటి కార్యక్రమాలు పెంపకదారులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పూర్ణచంద్రిక, అసిస్టెంట్ చంద్రయ్య వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్, బండారి లావణ్య , మరియు గొర్రెలు మేకల కాపలాదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# బక్కి వెంకటయ్యకు అంబేద్కర్ యువజన సంఘం సన్మానం

**– కోహిర్ మండల్ సమస్యలపై దృష్టి**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి వచ్చిన బక్కి వెంకటయ్యను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్మెడ అనిల్ కుమార్, జిల్లా సభ్యుడు నాగేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా చెల్మెడ అనిల్ కుమార్ మండలంలోని పలు గ్రామాల మౌలిక సమస్యలను బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బక్కి వెంకటయ్య అంబేద్కర్ యువజన సంఘానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు శ్రీ చింతా ప్రభాకర్

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**



సంగారెడ్డి శాసనసభ్యులు గారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో , చింత సాయినాథ్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు, కాసాల బుచ్చిరెడ్డి మాజీ సి డి సి చైర్మన్,ఎస్ విజేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,సంగారెడ్డి పట్టణం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఏం విటల్ కొండాపూర్ మండలం మాజీ ఎంపీపీ , సంగారెడ్డి పట్టణ మజి కౌన్సిలర్లు రామప్ప మరియు విష్ణు, పట్టణ నాయకులు రాహుల్ ఎండి రుక్మద్దీన్ కొండాపూర్ మాజీ సర్పంచ్ ,మరియు , అశ్విన్ మాజీ కౌన్సిలర్, కొండల్ రెడ్డి మాజీ , సభ్యులు, గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొని కేక్ కట్ చేసే సీట్లు తినిపించుకున్నారు. జీసస్ ఫోటోను సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింతా ప్రభాకర్ గారికి బహుకరించి సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

# గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో వాజ్‌పేయి జయంతి వేడుకలు



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

దేశానికి సరికొత్త దశ, దిశ అందించిన మహోన్నత నేత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టికొప్పుల రాంబాబు, డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోదాసి అశ్విని కుమార్, జిల్లా సీనియర్ నాయకులు అరే కుమార్, సుంకరి రాజు పాల్గొన్నారు. అలాగే డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్, డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్, భూత్ అధ్యక్షులు పొలాబోయి నవీన్, గోదాసి లింగమూర్తి, తోగరు రాజకుమార్, డివిజన్ నాయకులు వీరేశం, విజయ్ తదితరులు హాజరయ్యారు. వాజ్‌పేయి దేశాభివృద్ధికి చేసిన సేవలను నేతలు గుర్తుచేసుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# వాడవాడన వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు

**– సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహణ**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని వాడవాడన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలు, ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కారాన్ గడ్డ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం రాష్ట్ర అధికార ప్రతినిధి, యువజన కాంగ్రెస్ నాయకుడు పొన్నం మధు ఆధ్వర్యంలో కారా?న్ గడ్డ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కరీంనగర్ అధ్యక్షుడు కృపా సాగర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు విశాల్, వరప్రసాద్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మధు మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన వెలిచాల రాజేందర్ రావు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని,ఆయురారోగ్యాలతో ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు.గీత భవన్ చౌరస్తాలో ఘనమైన జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు పంజాల కృపా సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని గీత భవన్ చౌరస్తాలో వెలిచాల రాజేందర్ రావు జన్మదిన వేడుకలు టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంజాల కృపా సాగర్ మాట్లాడుతూ, వెలిచాల రాజేందర్ రావు నాయకత్వం యువజన కాంగ్రెస్ విభాగానికి ఎంతో బలాన్ని చేకూర్చిందని, యువతను ప్రోత్సహిస్తూ మరెన్నో పదవులు అందుకోవాలని, నిండు నూరేళ్లు ప్రజల మధ్య ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, నాయకులు పొన్నం మధు, రేగొండ సందీప్, యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు ఆకుల ఉదయ్, ఉప్పారి విశాల్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల వాసు, ప్రధాన కార్యదర్శి కొయ్యడ వేణు, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కొక్కు సందీప్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకులు సుఫియన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు అన్నదానం కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యువతలో సేవాభావాన్ని పెంపొందించేలా సాగింది.దర్గా వద్ద చాదర్ సమర్పణ, ప్రత్యేక ప్రార్థనలు మొహమ్మద్ మాజీద్ అలీ ఆధ్వర్యంలో దర్గా హజరత్ సయ్యద్ కరిముల్లా షా ఖాద్రీ దర్గాలో చాదర్ పూలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ హబీబ్ రజా (హాజీ), హైమద్ అలీ, మొహమ్మద్ కరీం, మొహమ్మద్ ఆసిఫ్, మొహమ్మద్ షరీఫ్, మొహమ్మద్ సలీం, అస్లాం, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు వెలిచాల రాజేందర్ రావు యువసేన జిల్లా అధ్యక్షుడు కాసారపు కిరణ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు పేరుతో అర్చనలు చేపట్టారు.ఆటోనగర్‌లోని అనాథ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానంకాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ ఆధ్వర్యంలో ఆటోనగర్‌లోని అనాథ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పెనుగంచిప్రోలు గ్రామంలో క్రిస్మస్ పండగ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో పేదలకి దుప్పట్లు బట్టలు వైసిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరావు చేతుల మీదుగా పంపిణీ

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

ఏసు క్రీస్తు మార్గం అనుసరణీయమని అందరం క్షమాగుణం కలిగి ఉందామని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు గ్రామం సత్రం సెంటర్ బీసీ కాలనీ నందు రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ పండుగ అని అన్నారు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అనేది ఏసుక్రీస్తు బోధనల ద్వారా తెలుస్తుంది అన్నారు ప్రతి సంవత్సరం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బత్తుల రామారావు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రాలను దుప్పట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు గుత్తా శంకర్ రావు జగ్గయ్యపేట పట్టణ పార్టీ పటాన్ ఫిరోజ్



ఖాన్ అధ్యక్షులు రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్ రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగేశ్వరరావు ఏసుపోగు శ్రీనివాసరావు ఎంపీటీసీ కాకాని హరి గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ ఉన్నం శ్రీనివాసరావుద పొన్నం వెంకటేశ్వరరావు నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు బాసిపోగు ఆనంద్ పాల్ నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శీను మండల సోషల్ మీడియా నల్లబోతుల వెంకటేష్ స్థానిక ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి నేడు

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహామనీషి, దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, అభివృద్ధి ప్రధాత, పూర్వ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి నేడు ఘనంగా నిర్వహించబడుతోంది. 1924 డిసెంబర్ 25న జన్మించిన వాజపేయి, 2018 ఆగస్టు 16న కన్నుమూశారు. ప్రజాస్వామ్య విలువలు, సమన్వయ రాజకీయాలు, జాతీయతతో కూడిన అభివృద్ధి ఆయన పాలనకు గుర్తింపు. కూటమి రాజకీయాలకు స్థిరత్వం ఇచ్చిన నేతగా, విభిన్న భావజాలాల మధ్య సమతుల్యత సాధించిన అరుదైన నాయకుడిగా ఆయన భారత రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా దేశ రక్షణకు బలం చేకూర్చడం, సువర్ణ చతుర్భుజ రహదారి ప్రాజెక్టుతో మౌలిక వసతుల అభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణ పట్టణ అభివృద్ధిని సమన్వయంగా ముందుకు తీసుకెళ్లడం వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు వాజపేయి పాలనలో చోటు చేసుకున్నాయి. కవిత్వం, సాహిత్యంపై ఉన్న మక్కువతో రాజకీయాలకు మానవీయ స్పర్శను జోడించిన నేతగా ఆయనను దేశం గుర్తు చేసుకుంటోంది. గత సంవత్సరకాలంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న వాజపేయి శతజయంతి ఉత్సవాలకు కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తనకు గౌరవంగా, అదృష్టంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. వాజపేయి ఒక ప్రేరణ, ఒక స్ఫూర్తి, ఒక నిబద్ధత అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆచరించడమే ఆయనకు నిజమైన



నివాళి అని తెలిపారు. యావత్ భారత జాతి గర్వించే భారతరత్న అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నేతలు, వివిధ సంస్థలు ఘన నివాళులు అర్పిస్తున్నాయి. డిసెంబర్ 25 అంటే ప్రతి భారతీయుడి మనసులో గుర్తుకొచ్చే పేరుఅటల్ బిహారీ వాజపేయి అని పలువురు కొనియాడుతున్నారు.

# ఘనంగా 34 వార్షికోత్సవ వనభోజన మహోత్సవం..

**– నూతన క్యాలెండర్ 2026 ఆవిష్కరణ.......**

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 26**

మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని కాప్రా మండల్ మార్కండేయ నగర్ లోని, మార్కండేయ భవనములో పద్మశాలి సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో 34వ వార్షికోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. కాప్రా పద్మశాలి సంఘం అధ్యక్షులు ధార్న మల్లేశం మాట్లాడుతూ కీసర శ్రీరామలింగేశ్వర స్వామి ఆశీర్వాదంతో ప్రారంభమైన మన సంఘం 34 వసంతాలు పూర్తి చేసుకున్నదని. సంఘ సభ్యులందరికీ 34వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు మన సంఘం హుందాగా ముందడుగు వేస్తున్నది. ఇది మన సంఘం సభ్యులు అందరి సమిష్టి కృషి అని, పద్మశాలి కుల బంధువులు, మీ అందరి సహాయ సహకారాలతో కాప్రా సంఘానికి ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నామని ఆయన గుర్తు చేశారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ అంతేకాకుండా ఈ సంవత్సరకాలంలో సంఘం భవనంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం, భవన అభివృద్ధి, ఆధునీకరణలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేకంగా మహిళల కోసం ఆషాడ మాసంలో గోరింటాకు ఉత్సవం, శ్రావణమాసంలో



జంధ్యాల పౌర్ణమి పూజ, మహిళల కొరకు వరలక్ష్మీ వ్రతము, అశ్వియుజ మాసంలో బతుకమ్మ సంబరాలు, సంక్రాంతి పండుగ సందర్భంగా రంగోలి పోటీలు కూడా నిర్వహించుకుంటామని సంఘం సభ్యులు తెలిపారు. ఈ సభా కార్యక్రమాలలో ప్రత్యేక ఆహ్వానితులు మరియు ముఖ్య అతిధులతో కలిపి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రావిరాల ముత్యాలు, కోశాధికారి మద్య ఆనందం, ఇన్చార్జి కార్యదర్శి రాపోలు హేమలత, డైరెక్టర్ వనమాల వీణా దేవి, కో ఆప్టడ్ నెంబర్ వనమాల శంకర్ మరియు పద్మశాలి కుల పెద్దలు సంఘం నాయకులు కుల బంధువులు అందరూ సతీసమేతంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రౌడీ జనార్దన్ ప్లాన్ ఏంటి..?



విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కింగ్ మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి నుంచి వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై భారీ హైప్ ఉంది. ఐతే ఈ సినిమా విషయంలో ఆడియన్స్ అంచనాలు తారుమారయ్యాయి. విజయ్ వరకు ఓకే కానీ సినిమాను గౌతం ఫుల్ సాటిస్ఫైడ్ గా తీయడంలో విఫలమయ్యాడు. ఐతే కింగ్ డమ్ తో కమర్షియల్ హిట్ కొట్టాలని చూసిన విజయ్ కి నిరాశ తప్పలేదు. సినిమా విషయంలో ఎక్కడ తప్పు జరిగింది అన్న విశ్లేషణలు చేస్తున్నారు. కింగ్ డమ్ కి సీక్వెల్ కూడా ఉందని హింట్ ఇచ్చారు. మరి రిజల్ట్ చూశాక సీక్వెల్ ని తీస్తారా లేదా అన్నది చూడాలి. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో.. ఇక ఇదిలాఉంటే విజయ్ దేవరకొండ నెక్స్ట్ రౌడీ జనార్దన్ అనే సినిమా చేస్తున్నాడు. రవికిరణ్ కోలా డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్న రౌడీ జనార్దన్ సినిమా ఇప్పటికే సెట్స్ మీద ఉంది. ఈ సినిమా రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో లవ్ కం యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తుంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో ఫస్ట్ టైం రాయలసీమ నేపథ్యంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో చేస్తున్న కారణంగానే ఆమధ్య కింగ్ డం ఈవెంట్ తిరిపతిలో జరిగితే చితూరు యాసలో మాట్లాడాడు విజయ్. ఐతే కింగ్ డ మొదటి షోతో పాజిటివ్ టాక్ తో మొదలైనా చిన్నగా యావరేజ్ టాక్ తెచ్చుకుని ఫైనల్ గా ఫెయిల్యూర్ అటెంప్ట్ అయ్యింది. ఈ సినిమా ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేదని టాక్. ఐతే ఈ టైంలో రౌడీ జనార్దన్ మీదే తన హోప్స్ పెట్టుకున్నాడు విజయ్ దేవరకొండ. ఆల్రెడీ వరుస ఫ్లాపులతో దిల్ రాజు కూడా విజయ్ సినిమా మీదే గురి పెట్టుకుని ఉన్నాడు. విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్.. విజయ్ దేవరకొండ రౌడీ జనార్దన్ ఇటు నిర్మాతకు, అటు హీరోకి ఒక మంచి హిట్ ఇవ్వాలి. ఐతే రౌడీ జనార్దన్ అప్డేట్స్ విషయంలో మేకర్స్ ఆచి తూచి అడుగులేస్తున్నారు. సినిమా రిలీజ్ ఎప్పుడన్న క్లారిటీ లేదు. చెప్పడానికి అయితే 2026 సమ్మర్ కి తెచ్చే ప్లాన్ ఉందట. రౌడీ జనార్దన్ విజయ్ కి పర్ఫెక్ట్ టైటిల్. విజయ్ ని మీడియాలో అంతా కూడా రౌడీ బోయ్ అనేస్తారు. అంతేకాదు విజయ్ దేవరకొండ కూడా తన ఫ్యాన్స్ ని రౌడీస్ అని పిలుస్తాడు. విజయ్ దేవరకొండ క్లాత్ బ్రాండ్ నేం కూడా రౌడీనే. సో ఇన్ని కలిసి వచ్చేలా టైటిల్ ఉంది కాబట్టి సినిమాకు ఇది కలిసి వచ్చే అంశమే అని చెప్పొచ్చు. విజయ్ దేవర కీర్తి సురేష్ చేసిన మహానటి సినిమాలో నటించాడు. కానీ కీర్తి సురేష్ తో సీన్స్ లేవు. ఐతే రౌడీ జనార్దన్ లో ఈ ఇద్దరు కలిసి నటిస్తున్నారు. ఈ సినిమానే కాదు దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న ఎల్లమ్మ సినిమాలో కూడా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుంది.

# డైరెక్టర్ గా షాక్ ఇచ్చిన చిరుత పిల్ల!



ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలవుతాయంటారు. తాజాగా ఈ మాట మరోసారి నిజం చేసేలా ఉంది ముంబై బ్యూటీ నేహాశర్మ. ఈ బ్యూటీ టాలీవుడ్ కి చిరుత సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే గ్రాండ్ హిట్ అందుకుంది. కానీ ఆసక్సెస్ ని కంటున్యూ చేస్తూ తెలుగులో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. రెండు..మూడు తెలుగు సినిమాలతోనే బాలీవుడ్ కి పరిమితమైంది. హాట్ బ్యూటీ కొత్త అవతారం: కెరీర్ ఆరంభంలోనే హిందీ అవకాశాలతో బిజీ అయింది. కానీ నటిగా మాత్రం రావాల్సినంత గుర్తింపు రాలేదు. ఖాళీగా లేకుండా దశాబ్దం పాటు ప్రయాణాన్ని కొనసాగించింది గానీ ఇండస్ట్రీలో నటిగా తన మార్క్ మాత్రం వేయలేకపోయింది. సినిమా ల్లో నటికంటే? సోషల్ మీడియాలో బిట్టిపొట్టి దుస్తుల్లోనే ఎక్కువగా ఫేమస్ అయింది. ఇన్ స్టా వేదికగా అమ్మడు చేసే అందాల రచ్చ అంతా ఇంతా కాదు.నిర్మాతగా స్టార్ హీరో: తాజాగా ఈ బ్యూటీ దర్శకురాలిగా కొత్త ప్రయాణానికి రెడీ అవుతోంది. అదీ ఆషామాషీ చిత్రం కాదు. ఏకంగా ఓ భారీ యాక్షన్ చిత్రానికే సంకల్పించింది. ఇందులో సిద్దాంత్ చతుర్వేది, మోహిత్ కీలక పాత్రలు పో షిస్తున్నారు. 1985 నేపథ్యంలో సాగే పిరియాడిక్ చిత్రమిది. ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది చిన్న చితాకా హీరో కాదు. నేహాశర్మ ట్యాలెంట్ ను నమ్మి ఏకంగా బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగణ్ కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి రెడీ అవుతున్నారు.ఇదో సంచలనం: ఆయన సొంత నిర్మాణ సంస్థలోనే ఈ చిత్రం నిర్మాణం కానుంది. దీంతో నేహ శర్మ పేరు మరోసారి నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అమ్మడిలో క్రియేటివ్ యాంగిల్ కూడా ఉందా? అని చర్చించుకుంటున్నారు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి ఎరుక? అన్నట్లు ఎవరి ట్యాలెంట్ ఎంత? అన్నది ముందే అంచనా వేయ లేం. నటిగా ఫేం సాధించలేని బ్యూటీ దర్శకురాలిగా సక్సెస్ అయితే? ఆమె జాతకమే మారిపోతుంది. అసలే బాలీవుడ్ లో లేడీ డైరెక్టర్లు చాలా తక్కువ. క్రియేటివ్ రంగంలో మహిళలు కూడా రాణించాలని మేథా వర్గం కోరుకుంటోన్న నేపథ్యంలో? నేహ శర్మ కెప్టెన్ కుర్చీ ఎక్కడం ఇప్పుడో సంచలనం

# చాహల్ తో విడాకులపై ధనశ్రీ రియాక్షన్..



ఏం జరుగుతోందో అర్థం కాలేదు! ప్రముఖ నటి ధనశ్రీ టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే..అయితే ఈ విడాకులపై ఆమె తాజాగా ఓపెన్ అయ్యారు.ప్రముఖ నటి ధనశ్రీ టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే..అయితే ఈ విడాకులపై ఆమె తాజాగా ఓపెన్ అయ్యారు. తాజాగా ఒక పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె.. చాహల్ తో విడాకుల విచారణ జరిగేటప్పుడు కోర్టులో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుని కన్నీళ్లు పెట్టుకుంది. ముఖ్యంగా విడాకులు తీసుకోవాలని ముందే డిసైడ్ అయినప్పటికీ.. కోర్టులో ఎందుకో తాను తన భర్త నుంచి విడిపోతుండడంతో తట్టుకోలేక కన్నీటి పర్యంతమయ్యానని చెప్పుకొచ్చింది. ఈమె మాటలు బట్టి చూస్తే భర్తతో విడిపోవడం ఇష్టం లేదేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు అభిమానులు. కోర్టులో విడాకుల విచారణపై ధనశ్రీ ఎమోషనల్ కామెంట్స్.. విడాకుల విచారణ సమయంలో కోర్టులో ఏం జరిగింది అనే విషయంపై ధన శ్రీ మాట్లాడుతూ.. "విడాకులు తీసుకోవాలని ఇద్దరం ముందే నిర్ణయించుకున్నాము. కానీ కోర్టులో విడాకుల విచారణ జరుగుతున్నప్పుడు అనుకోకుండానే నేను భావోద్వేగానికి గురయ్యాను.అందరి ముందు కేకలు వేయడం మొదలుపెట్టాను. ఆ సమయంలో నా లోపల ఏం జరుగుతోందో కూడా బయటకి చెప్పలేని పరిస్థితిలో ఉన్నాను. దాంతో కేకలు వేస్తూ ఏడుస్తూనే ఉన్నాను. కోర్టు తీర్పు రాగానే చాహల్ ముందుగా బయటకు వెళ్లిపోయారు. ఇప్పటికీ ఆ ఘటన ఇంకా నాకు గుర్తుంది "అంటూ ఆ చేదు జ్ఞాపకాలను గుర్తుచేసుకుంది. టీ షర్టు వివాదంపై కూడా స్పందించిన ధనశ్రీ.. ఇదిలా ఉండగా కోర్టు విచారిస్తున్న సమయంలో చాహల్.. "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అనే టెక్స్ట్ ఉన్న టీ షర్టు ధరించడంతో అది కూడా వివాదంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై ఆమె మాట్లాడుతూ.." ఈ షర్ట్ కంటే ముందే ప్రజలు నన్ను నిందిస్తారని తెలుసు. అయితే కోర్టులో చాహల్ టీ షర్టుపై టెక్స్ట్ ను నేను గమనించలేదు. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ షర్ట్ వీడియోలు వైరల్ అయ్యాయి. ఇలాంటివి ఏమైనా ఉంటే పర్సనల్గా పంపించాలి కాని ఇలా టీషర్టు రూపంలో సందేశం ఇవ్వడం ఏంటి?" అంటూ కూడా ఆమె ప్రశ్నించింది. అంతేకాదు ఈ విషయంలో ఇంకా పరిణితి చెందాలి అని పరోక్షంగా చాహల్ కి చురకలంటించింది ధనశ్రీ. ధనశ్రీ వర్మ చాహల్ ను 2020లో వివాహం చేసుకున్నారు. మనస్పర్థలు రావడంతో 2025లో విడాకులు తీసుకొని వివాహ బంధానికి ముగింపు పలికారు. ధనశ్రీ కెరియర్ విషయానికి వస్తే.. దంత వైద్యురాలిగా కెరియర్ ఆరంభించిన ఈమె.. ఆ తర్వాత డాన్స్, నటనపై మక్కువ ఉండటంతో యూట్యూబ్ ద్వారా మొదట భారీ పాపులారిటీ అందుకుంది. ఆ తర్వాత వెండితెరను కెరియర్ గా ఎంచుకున్న ఈమె.. కొరియోగ్రాఫర్ గా మారి పలు చిత్రాలకు పనిచేసింది.అలా 2021 లో వచ్చిన తమిళ చిత్రం 'మాస్టర్' సినిమాలో ఒక పాటకు కొరియోగ్రఫీ కూడా చేసింది. అలాగే హిందీలోని పలు చిత్రాలకి కొరియోగ్రాఫర్ గా పనిచేసింది ధనశ్రీ.ఆరేళ్ల ప్రాయం నుంచి భరతనాట్యం నేర్చుకున్న ఈమె తన వృత్తిని కొరియోగ్రాఫర్ గా కొనసాగించాలని కూడా నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇకపోతే కొరియోగ్రాఫర్ గానే కాకుండా నటిగా కూడా కెరియర్ మొదలుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కుతున్న తెలుగు సినిమా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాలో కీలక పాత్ర పోషిస్తోంది.

# లోకేష్.. సంక్లిష్ట స్థితి దాటాల్సిందే..?



లోకేష్ కనకరాజ్ డైరెక్టోరియల్ మూవీస్ అనగానే ఆడియన్స్ అంతా అదేదో పూనకాలు వచ్చిన వారిలా ఊగిపోతుంటారు. %లోకేష్ కనకరాజ్ డైరెక్టోరియల్ మూవీస్ అనగానే ఆడియన్స్ అంతా అదేదో పూనకాలు వచ్చిన వారిలా ఊగిపోతుంటారు. తమిళ్ లోనే కాదు తెలుగులో కూడా ఆయన అంత వైబ్రేషన్స్ తెచ్చాడు. తప్పేం లేదు ఖైదీ, విక్రం సినిమాలు చూస్తే ఆయన ఈ క్రేజ్ కు అర్హుడనే భావన వస్తుంది. ఐతే ఎప్పుడైతే అంచనాలు పెరుగుతాయో అప్పుడు అసలు స్టోరీ మొదలవుతుంది. కూలీ కాదు లియో టైం లోనే లోకేష్ డిజప్పాయింట్ చేశాడు. ఆ సినిమాకు ముందున్న బజ్ వేరు సినిమా రిలీజ్ అయ్యాక వచ్చిన వసూళ్లు వేరు. లోకేష్ డైరెక్టర్ గా ఫెయిల్.. ఎల్.సి.యు అంటూ లోకేష్ సినిమాలకు లేనిపోని క్రేజ్ తెచ్చి అతని క్రేజ్ అతని సినిమాకు అడ్డుగా మారేలా చేస్తున్నారు. ఐతే కూలీ సినిమా రజనీ, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ ఇంత స్టార్ కాస్ట్ ఉన్నా కూడా లోకేష్ డైరెక్టర్ గా ఫెయిల్ అయ్యాడు. సినిమాలో కొన్ని మెరుపులు మాత్రమే ఆ ఇది లోకేష్ సినిమా అనేలా ఉన్నాయి తప్ప మిగతాది ఏమి లేదు. ఐతే లోకేష్ కనకరాజ్ నెక్స్ట్ ఖైదీ 2 చేస్తాడని అనుకుంటే దానికన్నా ముందు మరో భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నాడట. విక్రం లాంటి హిట్ ఇచ్చిన కమల్ తో లోకేష్ మరో సినిమాకు రెడీ అవుతున్నాడట. ఇక్కడ మరో క్రేజీ థింగ్ ఏంటంటే ఆ సినిమాలో సూపర్ స్టార్ రజనీకాంత్ కూడా ఉంటారట. రజనీ, కమల్ ఇద్దరినీ కలిపి లోకేష్ సినిమా తీయాలని అనుకుంటున్నాడు. ఇది చాలా పెద్ద సాహసమే అని చెప్పొచ్చు. హేమాహేమీలే ఈ ఇద్దరినీ ఒక సినిమాలో పెట్టడానికి ముందుకు రాలేదు. కెరీర్ మొదట్లో ఇద్దరు కలిసి నటించినా కూడా ఎవరికి వారు సూపర్ స్టార్స్ గా మారాక అది జరగలేదు. ఐతే లోకేష్ మాత్రం ఈ ఇద్దరితో సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాడట. ఐతే స్టార్స్ ని పెట్టుకోవడం వరకు ఓకే కానీ వాళ్ల ఇమేజ్ కి తగిన స్కోప్ ఇవ్వాలి. కూలీ చూశాక లోకేష్ డైరెక్షన్ మీద అనుమానం వచ్చేలా చేసుకున్నాడు. మరి రజనీ, కమల్ సినిమా అయినా ఇద్దరిని సరిగా వాడుకుంటాడా లేదా అన్నది డిస్కషన్ జరుగుతుంది. లోకేష్ మాత్రం ఈసారి తన ఒరిజినల్ టాలెంట్ ఏంటో చూపిస్తా అని అంటున్నాడు. సో ఈ ప్రాజెక్ట్ ముందుకొస్తే మాత్రం కార్తితో తీయాల్సిన ఖైదీ 2 వెనక్కి వెళ్లినట్టే లెక్క. మరి లోకేష్ ఏం ఆలోచిస్తున్నాడో కానీ అతని ఫ్యాన్స్ మాత్రం కూలీ లో మిస్సైన ఫైర్ ని తన నెక్స్ట్ సినిమాలో చూడాలని ఫిక్స్ అయ్యారు.

# దీపికా పదుకొనె 100 రోజుల యుద్ధం.. కండీషన్స్ అప్లై..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనె సౌత్ సినిమాల మీద ఆసక్తి చూపిస్తుంది. అమ్మడు ఇప్పటికే ప్రభాస్ తో కల్కి 2898 **AD** సినిమాలో నటించింది.బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనె సౌత్ సినిమాల మీద ఆసక్తి చూపిస్తుంది. అమ్మడు ఇప్పటికే ప్రభాస్ తో కల్కి 2898 **AD** సినిమాలో నటించింది. ఆ సినిమాలో సుమతి రోల్ లో తన మార్క్ చాటింది. కల్కి 2 లో కూడా దీపిక ఉంటుందని తెలిసిందే. కల్కి తర్వాత దీపికా పదుకొనె పుష్ప రాజ్ మూవీ అదే మన అల్లు అర్జున్ 22వ సినిమాలో ప్లేస్ అయ్యింది. అట్లీతో అల్లు అర్జున్ చేస్తున్న సైఫై మూవీ లో దీపిక పదుకొనె భాగం అవుతుంది. ఆమెతో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ కూడా ఈ సినిమాలో ఉంటారని టాక్. అల్లు అర్జున్ 3 వేరియేషన్స్ లో.. వాళ్లందరిలో దీపిక పదుకొనేదే మెయిన్ రోల్ అని తెలుస్తుంది. మిగతా ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ ది జస్ట్ క్యామియో రోల్ లా ఉంటాయట. అట్లీ ఈ సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా తెరకెక్కిస్తున్నాడు. హాలీవుడ్ రేంజ్ ట్రీట్ మెంట్ తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తుంది. అంతేకాదు సినిమాలో కనిపిస్తారట. ఐతే ఈ సినిమా కోసం దీపిక పదుకొనె బల్క్ డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. సినిమాలో ఆమె వారియర్ రోల్ లో నటిస్తుంది. ఈ సినిమాను మోషన్ కాప్చర్ టెక్నాలజీతో షూట్ చేస్తున్నారు. ఇండియన్ తెర మీద ఇలాంటి సినిమాలు చాలా అరుదు. ఐతే ఈ సినిమా కోసం దీపిక పదుకొనె 100 రోజుల పాటు డేట్స్ ఇచ్చినట్టు తెలుస్తుంది. సో హండ్రెస్ట్ డేస్ అల్లు అర్జున్ సినిమాకే దీపిక పనిచేయాల్సి ఉంటుంది. తప్పకుండా దీపిక పదుకొనె ఈ సినిమాకు ప్లస్ అవుతుందని అంటున్నారు. దీపికా 100 డేస్ డేట్స్.. దీపికా 100 డేస్ డేట్స్ కి భారీ మొత్తంలోనే ఛార్జ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. దీపిక పదుకొనె సౌత్ సినిమాల్లో నటించడం ఆమె ఫ్యాన్స్ కి కూడా క్రేజీగా ఉంది. ఐతే ఇప్పుడు సౌత్, నార్త్ అనే తేడా లేకుండా ఇండియన్ సినిమాగా చూస్తున్నారు కాబట్టి తప్పకుండా బాలీవుడ్ స్టార్ హీరాయిన్స్ అంతా కూడా సౌత్ సినిమాల్లో నటించే ఛాన్స్ ఉంది. దీపికా ఇచ్చిన 100 డేస్ లో షూటింగ్ పూర్తి చేయాలి లేదంటే మళ్లీ కష్టమవుతుందని మేకర్స్ భావిస్తున్నారట. కల్కి తర్వాత వెంటనే అల్లు అర్జున్ సినిమా ఓకే చేయడం చూస్తుంటే దీపిక తెలుగులో కూడా మరిన్ని సినిమాలు చేసే ప్లాన్ లోనే ఉందనిపిస్తుంది. మరి %ూాూ% 22 సినిమాకు దీపిక ఎంత మేరకు ప్లస్ అవుతుంది అన్నది చూడాలి.

# ఏందమ్మా జాకీ ఈ పులి వేషం?



అందాన్ని అందంగా ప్రెజెంట్ చేయడం ఒక కళ. ఈ కళలో చాలా ఆరితేరిపోయింది జాక్విలిన్ ఫెర్నాండెజ్. ఈ శ్రీలంకన్ బ్యూటీ బికినీ బీచ్ సెలబ్రేషన్, ముంబైలో ర్యాంప్ వాక్ లు, ఐపీఎల్ సీజన్లో డ్యాన్సులు మెరుపులతో ప్రతిసారీ తనదైన ప్రత్యేకతను చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. ప్రతిసారీ వేదిక ఏదైనా తానే కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఫ్యాషన్ సెన్స్ పరంగా నిరంతరం యువతరంలో స్ఫూర్తి నింపుతూనే ఉంది.తాజాగా జాక్విలిన్ స్పెషల్ ఫ్రాక్ లో కనిపించి ఆశ్చర్యపరిచింది. ఇది చూడగానే ఏంటమ్మా ఈ పులి వేషం? అంటూ అభిమానులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. జాకీ ఈసారి సేవ్ టైగర్స్ అని నినదిస్తుందా? అంటూ కొందరు కామెంట్లు చేస్తున్నారు. అందమైన టైట్ ఫిట్ ఫ్రాక్పై టైగర్ ఫోటోలను ముద్రించిన ప్రింటెడ్ డిజైనర్ డ్రెస్ నిజంగా అందరినీ ఆకట్టుకుంది. బ్యాక్ లెస్, షోల్డర్ లెస్ లుక్స్ సహా రకరకాల భంగిమల్లో జాకీ అదిరిపోయే ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్లో వైరల్గా మారుతోంది.నిజమైన టైగర్ అయినా అలా జాక్విలిన్ ముందు నడుచుకుంటూ వెనక్కి తిరిగి చూడాల్సిందే! అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. జాక్విలిన్ కెరీర్ మ్యాటర్కి వస్తే –వెల్ కం బ్యాక్ 3– మినహా చేతిలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. జైలు నుంచే తన ప్రియుడు సుకేష్ చంద్రశేఖర్ చాలా ప్రాజెక్టులు ఆఫర్ చేస్తున్నాడు. కానీ వాటిని జాకీ తిరస్కరిస్తూ పరువు కాపాడుకునే పనిలో పడింది. మరోవైపు జాక్విలిన్ 120కోట్ల పైబడిన నికర ఆస్తులతో రిచెస్ట్ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com